# తెలంగాణ దిశ భాగ్యనగరి

హైదరాబాద్ | రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ - మల్కాజిగిరి    సోమవారం, 7-07-2025    పేజీలు : 08


## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# "బస్తీ బాట"

### కాంగ్రెస్ గ్రేటర్ నేత నెమిలె అనిల్ కుమార్ "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీలో పర్యటన






**మల్లాపూర్, జూలై 06, (తెలంగాణ దిశ) :** "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీ లో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలె అనిల్ కుమార్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయో లేదో అని అధికారులతో మాట్లాడి ఆరా తీసారు. అలాగే పథకాలు అందని వారికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతీ ఇంటికి ఆరు గ్యారంటీలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్ సి సెల్ జిల్లా సలహాదారులు పిజి. సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వి. శ్రీనివాస్, మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, పంజాల శ్రీనివాస్, కె. సురేష్ గౌడ్, మల్లాపూర్ ఎస్ టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్, మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్స్, అశోక్ గౌడ్, జానీ, అక్కు, హరి, భాను, భరత్, రఘు, వెంకట్, మహిళా నాయకురాళ్లు ఇంతియాజ్ బేగం, ఇష్రాత్ బానో తదితరులు పాల్గొన్నారు.

## వంజరి సంఘం ఎన్నికలను

# వెంటనే నిర్వహించాలి

### వంజరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలేరు సురేష్



**తార్నాక, జూలై 06, (తెలంగాణ దిశ) :** కాల పరిమితి ముగిసిన తెలంగాణ వంజరి సంఘానికి వెంటనే ఎన్నికలు జరిపించాలని వంజరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలేరు సురేష్ డిమాండ్ చేశారు. తార్నాక కేంద్ర కార్యాలయం కొనసాగుతున్న తెలంగాణ వంజరి సంఘానికి ఎన్నికలు ముగిసి మూడు సంవత్సరాల, మూడు నెలలు దాటిన ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా పాత కమిటీ దౌర్జన్య పూరితంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సహకార శాఖలు ఆమోదించిన నియమావళి ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా అక్టోబర్ వరకు పదవిలో కొనసాగి ఆ తరువాత ఎన్నికలు నిర్వహించాలా వద్దా అనే అంశంతో సర్వసభ్య సమావేశం పెడతామని ప్రకటించడం యావత్తు కులస్తులను అవమానించడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ఉప్పల్ భాగయత్ లో భవన నిర్మాణం కోసం కులస్తుల ఎటువంటి ఆమోదం లేకుండా సంఘం నిధులన్నీ వెచ్చించారని అన్నారు. దానికి సంబంధించిన వివరాలు కులస్తులకు తెలియజేయకుండా గోప్యత పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. మూడు సంవత్సరాల సంఘం నిధుల ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందరో కుల పెద్దలు శ్రమించి జమ చేసిన నిధులతో నిర్మించిన తార్నాక సంఘ భవనాన్ని బ్యాంకుకు తాకట్టు పెట్టి అప్పులు తేవాలని చూస్తున్నారని, అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆయన ఆక్షేపించారు. అధికారం తనకే ఉందని తలంపుతో పదవీకాలం ముగిసిన కమిటీ చూపిస్తున్న వైఖరిని కులస్తులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు. మూడు సంవత్సరాల్లో జరిగిన అన్ని విషయాలపైన కులస్తులకు సమగ్రమైన వివరాలు సవివరంగా ప్రచురించి తెలుపుతామని ఆయన అన్నారు.



### శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి విరాళం అందజేత

**కాప్రా,జూలై 06, (తెలంగాణ దిశ):** కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు, ఎస్ఆర్ఎం ఎండి తన్నీరు శ్రీహరి ఆదివారం రూ. 55 వేల చెక్కును ఆలయ ట్రస్ట్ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో సుమారు రూ. 12లక్షల వ్యయంతో షెడ్డు నిర్మిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. షెడ్డు నిర్మాణం కోసం విరాళం అందించిన తన్నీరు శ్రీహరిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి,పబ్బతి నరేందర్ గౌడ్, ఓర్ల శ్రీధర్ రెడ్డి, జి. సత్యనారాయణ, ఆలయ ప్రధానార్చకులు రవి మూర్తి శర్మ, ఆలయ క్లర్క్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

# మృత్యుంజయ హోమం




## సీనియర్ సిటిజన్ కార్యాలయం రెండవ అంతస్తు ప్రారంభం

**ఏఎస్ రావునగర్, జూలై 06, (తెలంగాణ దిశ) :** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో జరిగిన హోమం, సీనియర్ సిటి జన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవాని నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో దశల వారిగా సమస్యలను పరిష్కరి స్తున్నామని అన్నారు. అన్ని కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయ ంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, అధ్యక్షుడు వల్లభనేని శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు, ఉపాధ్యక్షులు పెద్ద శ్రీనివాస్, చిరంజీవి, సంయుక్త కార్యదర్శి ఓబుల్ రెడ్డి, సదాలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి శ్రీనివాసు, మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటరాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా జీజేపీ సిద్ధాంతకర్త శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూలై 06, (తెలంగాణ దిశ) :** జీజేపీ సిద్ధాంతకర్త, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం ప్రగతినగర్ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ దేశానికి శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న శ్యాంప్రసాద్ జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో ను పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన నిర్ణయాలను వ్యతిరేకించి జనసంఘ్ ను స్థాపించారని తెలిపారు. బెంగాల్ విభజన సమయంలో, కాశ్మీర్ కు, భారతదేశానికి ఇద్దరు ప్రధానులు, రెండు చిహ్నాలు, రెండు జాతీయ జెండాలు ఉండటాన్ని నిరసిస్తూ ఉద్యమించి జైలు పాలై తుదిశ్వాస విడిచారని అన్నారు. దేశం కోసం చిత్తశుద్ధితో పని చేసి ప్రాణాలను అర్పించిన ఆ మహనీయుని యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ గౌడ్, సాయి కిషోర్ ఉపాధ్యక్షులు నల్లమోతు నరేష్, యువ మోర్చా నాయకులు అనిరుద్ర, జూకంటి నరసింహారెడ్డి, కోశాధికారి రవి కుమార్, ఓబిసి మోర్చా నాయకులు వేణుమాధవ్, గిరిజన మోర్చా నాయకులు రఘు, యువ నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**నాగారం, జూలై 06, (తెలంగాణ దిశ):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్ ఫేస్ టు లో ఆదివారం ఎస్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్వేత, డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో పలువురిని పరీక్షించి అవసరమైన మందులను అందజే శారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను కాలనీ బస్తీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదం షఫీ, కాలనీ కమిటీ సభ్యులు కె. రామచంద్ర రెడ్డి, సాయి యాదవ్, ఆనందశర్మ, లక్ష్మీనారాయణ, రమేష్ బాబు,జై బాలు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన వుషు నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు

## క్రీడా సంఘాల కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం - స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి - తెలంగాణ టీంకు 25 మెడల్స్

**హైదరాబాద్, జూలై 06, (తెలంగాణ దిశ) :** క్రీడా సంఘాలు నిర్వహించే వివిధ క్రీడా కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 24వ జూనియర్ నేషనల్ (చైనీస్ యుద్ధ కళ) ఛాంపియన్ షిప్– 2025 ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా ప్రోత్సాహక ప్రభుత్వం ఇస్తున్న సహకారంతోఅనేక జాతీయ క్రీడా సమాఖ్యలు పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ను వేదికగా ఎంచుకుంటున్నాయని అన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కాలంలోనే అనేక పోటీల నిర్వహణ ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. వుషు నేషనల్ ఛాంపియన్ షిప్ ను అత్యంత ఘనంగా నిర్వహించిన తెలంగాణ వుషు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ రాజ్, అబ్దుల్ ఓమర్ లను ఆయన అభినందించారు. అనంతరం చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి సోనా సోనీ బాలాదేవిలు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక బంగారు, రెండు రజత, 22 కాంస్య పతకాలతో పాటు మొత్తం 25 పతకాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వుషు ఫెడరేషన్ ఇండియా సీఈఓ సోహెల్ అహ్మద్, ఉపాధ్యక్షులు మనీష్ టక్కర్, పి. ఆజాద్, టెక్నికల్ డైరెక్టర్ శంభు శెట్టి కార్యదర్శులు




అక్కో అశోక్ ముఖాసి,కటే కిజీ, ఈసీ మెంబర్ షబ్బీర్, తెలంగాణ ఉషూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఆర్ ప్రేమ్ రాజ్,అబ్దుల్ అమర్, సంయుక్త కార్యదర్శి ఆర్. కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీజేపీ సిద్ధాంతకర్త శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





**దమ్మాయిగూడ, జూలై 06, తెలంగాణ దిశ) :** జన సంఘ్ జీజేపీ సిద్ధాంతకర్త, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నాగారం బిజెపి నేతలు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం భారతీయ జనతా మహిళా మోర్చా దమ్మాయిగూడ అధ్యక్షురాలు రొట్టం ప్రశాంతి సురేష్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రగతినగర్ లో మొక్కలు నాటారు. పార్టీ నాయకులు అరుణ శ్రీ, ముత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశానికి శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. స్వాత ంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న శ్యాంప్రసాద్ జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో ను పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన నిర్ణయాలను వ్యతిరేకించి జనసంఘ్ ను స్థాపించారని తెలిపారు. బెంగాల్ విభజన సమయంలో, కాశ్మీర్ కు, భారతదేశానికి ఇద్దరు ప్రధానులు, రెండు చిహ్నాలు, రెండు జాతీయ జెండాలు ఉండటాన్ని నిరసిస్తూ ఉద్యమించి జైలు పాలై తుది శ్వాస విడిచారని అన్నారు. దేశం కోసం చిత్తశుద్ధితో పని చేసి ప్రాణాలను అర్పించిన ఆ మహనీయుని యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు తోట నరేష్, బిజెపి మున్సిపాలిటీ శ్రేణులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నిజాంపేట్ ప్రగతి నగర్ వాసులు





**కుత్బుల్లాపూర్, జూలై 06, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని ప్రగతి నగర్ లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో ప్రగతి నగర్ అధ్యక్షులు అధ్యక్షులు పోచంపల్లి రమేష్, నాగరాజు మిత్ర బృందానికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, సోహెల్, వంశీ, మధు, భార్గవ్, ఎస్ తేజ, శ్రీనివాస్, టి పరమేష్, శోభన్, అఖిల్, మహేష్, రాజు, గురువాహీ, పి. నవీన్, రాజేష్, సాయి, రాజేష్, రమేష్ బాబు, సత్యనారాయణ, గాంధీ, మాధవి, సంపత్ రెడ్డి, శ్రీనివాసరాజు, టి. గాంధీ, నాని, నాయుడు, నాగేష్, సన్నీ యాదవ్, రాము, నిఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో ఘనంగా మొహరం వేడుకలు



**కాప్రా, జూలై 06, (తెలంగాణ దిశ) :** కాప్రాలో ఆదివారం మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన ఓల్డ్ సిటీ గోల్డ్ మాన్ సూర్యా భాయ్ ని బిఆర్ఎస్ నాయకుడు గోగికార్ శివకుమార్, నజీర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపు నిర్వహించారు.

స్థానికులు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం శివకుమార్ మాట్లాడుతూ మొహరం వేడుకలు మత సామరస్యానికి, సోదర భావానికి, జీవిత విలువలకు అద్దం పడతాయని అన్నారు. శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని అన్నారు.

ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని గుర్తుచేసే సందర్భంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బ ద్ధంగా వేడుకలను జరుపుకుంటారని అన్నారు. మొహర్రం హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మతానుబంధం కంటే మనుషుల మధ్య ప్రేమ, గౌరవం ఎక్కువని ఈ వేడుకలు చాటి చెబుతాయన్నారు. కాప్రాలో ఐక్యతకు, అభివృద్ధి, సమాజ సేవే ధ్యేయంగా తను పని చేస్తానని తెలిపారు.

## చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : లక్ష్మారెడ్డి

**సైనిక్ పురి, జూలై 06, (తెలంగాణ దిశ):** చర్లపల్లి ఇండస్ట్రియల్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన కె. గోవింద్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన డి. శ్రీనివాస్ రెడ్డి సైనిక్ పురి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. నూతన కార్యవర్గానికి అన్ని రకాలుగా సహాయాన్ని అందిస్తానని తెలిపారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని



అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలంరెడ్డి, హరీష్ రెడ్డి, రవి, నెమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

## ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 06,(తెలంగాణ దిశ):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ లో అదివారం కమ్యూనిటీ హాల్ ను స్థానిక కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో కమ్యూనిటీహాళ్లను నిర్మాణం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అరవింద్ శ్రీనివాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు, శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం, వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి, ఎల్ఎస్ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రమేష్, విజయ రాములు, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అభి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, జూలై 06, (తెలంగాణ దిశ)** : నిజాంపేట్ బాచుపల్లి పరిధిలోని 16వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో ఆదివారం సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
కాలనీలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించారు. పనులను శంకుస్థాపన చేసిన సందర్భంగా కాలనీవాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగం పండు ముదిరాజ్, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నాని, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ పాలసీలపై సైబర్ కన్ను

**పాలసీలు, రెన్యువల్స్ పేరుతో మోసాలు**
**డేటా ప్రొవైడర్ల నుంచి పాలసీదారుల సమాచార సేకరణ**
**సైబర్‌క్రైమ్ పీఎస్‌లో పెరుగుతున్న కేసులు**



**హైదరాబాద్(తెలంగాణ దిశ):** మీ ఫోన్‌కు ఇన్సూరెన్స్ పాలసీలు, రెన్యువల్ పేరుతో మెసేజ్‌లు వస్తున్నాయా? ఫోన్‌కాల్స్, లింక్‌లు వస్తున్నాయా? అయితే జాగ్రత్త. ఇది సైబర్ దొంగల పని అయ్యే అవకాశం ఎక్కువ. ఏమరుపాటున ఆ లింకులను క్లిక్ చేస్తే ఇక నిండా మునిగినట్లే! అని హెచ్చరిస్తున్నారు సైబర్ క్రైం పోలీసులు. ఇప్పటివరకు వివిధ రూపాల్లో ఆశలు పెట్టి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ఇప్పుడు బీమా రంగంపైనా వల విసురుతున్నారు. బీమా బదలాయింపులు, సాంకేతిక సమస్యల సాకుతో, రెన్యువల్స్ పేరుతో సైబర్ దొంగలు మోసాలకు పాల్పడుతున్నారు. ప్రముఖ బీమా కంపెనీల పేర్లతో నకిలీ ఈ-మెయిల్స్, మెసేజ్‌లు పంపి డబ్బులు కొల్లగొడుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయని సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు. గత మూడు నెలల్లో సైబర్ పీఎస్‌కు వచ్చిన కేసుల్లో ఈ తరహా కేసులు దాదాపు 30శాతం ఉన్నాయని వారు పేర్కొన్నారు. మార్చి నెలాఖరులోగా గడువు ముగుస్తుందంటూ, ఒకవేళ కట్టకపోతే కట్టిన పాత డబ్బులు పోతాయంటూ బెదిరించి వారు పంపే లింక్‌లలో డబ్బులు కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. ఇలా కట్టి మోసపోయిన బాధితుల్లో ఎక్కువగా విద్యావంతులు, వృద్ధులు ఉండటం గమనార్హం.
ఇలాంటి మోసాలు వారంలో ఒకట్రెండు జరుగుతూనే ఉన్నాయని, ఈ మధ్యలో ఇవి మరిన్ని పెరిగాయని సైబర్‌క్రైం పోలీసులు చెప్పారు. ఇన్సూరెన్స్ వివరాలు, వాటి గడువు, ఇతరత్రా సమాచారం అటు పాలసీదారులకు, ఇటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మాత్రమే తెలుస్తాయి. అయితే సైబర్ నేరగాళ్లు ఈ వ్యక్తిగత సమాచారాన్ని అడ్డదారుల్లో కొనుగోలు చేస్తున్నారు. డేటా ప్రొవైడర్లు, బ్రోకింగ్ కంపెనీలు రూ.10వేల నుంచి రూ.50వేల వరకు డబ్బులు ఇస్తే లక్షలాది మంది పాలసీదారుల వివరాలను అందిస్తున్నాయి. ఇందులో పాలసీ వివరాలు వాటి గడువు, వాహనాల నంబర్లు, వాటి ఇన్సూరెన్స్ పాలసీలు.. ఇలా పూర్తిగా వ్యక్తిగత వివరాలు ఉంటున్నాయి. ఈ సమాచారంతో సైబర్ నేరగాళ్లు పాలసీదారులకు ఫోన్లు చేస్తూ, మెసేజ్‌లు పంపుతూ కొత్త బీమా, రెన్యువల్‌తో అధిక లాభాలు, బహుమతులు అందుకోవచ్చని ఆశ చూపుతున్నారు. కొంతమంది పాలసీదారులను నమ్మించి బ్యాంక్ ఖాతా వివరాలను సేకరిస్తున్నారు. ఆ తర్వాత వారి అకౌంట్లలో ఉన్న డబ్బులు కొట్టేస్తున్నారు. ఇటువంటి వాటిలో రిటైర్డ్ ఉద్యోగులు, పాలసీ దగ్గరపడి కొన్నిరోజుల్లోనే అయిపోతుంద నుకున్నవారు ముందస్తుగా చెల్లిస్తే మీకు బహుమతులు వస్తాయంటూ ఆశపె ట్టడంతో వారు ఇలాంటి ప్రలోభాలకు లొంగిపో యి తమ ఖాతల వివరాలు చెబుతున్నట్లు సైబర్ పోలీసులు తెలిపారు.
**వివరాలు అడిగితే మోసమే..!:** సైబర్ నేరగాళ్లు మొదట ఫోన్ చేసి రెన్యువల్స్, పాలసీలపై మాట్లాడి ఆ తర్వాత అవసరమైతే కొత్త పాలసీల విషయాలు చెప్పి అందుకు వారి వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారు. అటువంటి సందర్భంలో అలా చేసిన వారు సైబర్ మోసగాళ్లే అని గ్రహించమంటున్నారు సైబర్ పోలీసులు. ఎట్టి పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు రెన్యువల్స్, పాలసీ బదలాయింపు పేరుతో పంపే మెసేజ్, ఈ-మెయిల్స్‌లో పేమెంట్స్ లింక్స్ ఇవ్వవని, ఇన్సూరెన్స్ వెరిఫికేషన్ కోసం పాన్, ఆధార్ నంబర్లు, బ్యాంక్ వివరాలు అడగవని, ఇలా అడిగారంటే అది మోసమేనని గుర్తించాలని వారు చెప్పారు.
ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఎలాంటి విషయమైనా సదరు ఏజెంట్‌ను స్వయంగా కలిసి కానీ, లేక సంస్థ ఆఫీసులకు వెళ్లి అక్కడ వివరాలు తీసుకోవాలి తప్ప ఆన్‌లైన్‌లో వచ్చే ఏ మెసేజ్‌లకు స్పందించవద్దని పోలీసులు సూచించారు. మరోవైపు ఎల్ఐసీ ఇండియా యాప్ అని చూపించే ఫేక్ యాప్‌ను మీరు ఉపయోగిస్తే, చూసిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలంటూ ఎల్ఐసీ ఇటీవల నోటీస్ జారీ చేసింది. ఎల్ఐసీ పేరుతో కనిపించే ఇలాంటి యాప్స్ నిజంకాదని తెలిపింది. దీనివల్ల డబ్బులు కోల్పోయే ప్రమాదముందని, ఇలాంటి మొబైల్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
**ప్రొవైడర్ల నుంచి డేటా కొనుగోలు:** సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి పలు సంస్థలకు చెందిన ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయి.